
విజయం
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 08
• అక్షర సమరానికి నాంది..
బుధవారం /జూన్ 28 / 2023
https://vijayamdaily.com





# ఇల్లెందులో కోరం కనకయ్యకి ఘన స్వాగతం..

## రాజీవ్, ఇందిరమ్మలకు నివాళ్లు అర్పించిన జడ్పీచైర్మన్

## పట్టణ మహిళ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



(ఇల్లెందు-విజయం న్యూస్)
వచ్చేనెల రెండవ తేదీన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొనున్న సందర్భంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గల ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం ఇల్లందు పట్టణానికి వీచ్చేసిన మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యకు

➤ వివరాలు 02లో..

## ప్రజలకు మెరుగైన, నాణ్యమైన

# ఆర్టీసీ సేవలు

- కొత్త బస్సుల కొనుగోలుతో పాటు బస్టాండ్ల సుందరీకరణ
- ఎంజీబీఎస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- రంగారెడ్డి రీజియన్ పై టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్ష

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అన్ని చర్యలు తీసుకుంటోందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు.

➤ వివరాలు 03లో..



# ఇందిరమ్మ రాజ్యం తెస్తున్న భట్టికి ఘన స్వాగతం పలకాలి

**బహిరంగ సభకు భారీగా తరలిరావాలి**

**విలేకర్ల సమావేశంలో మొక్క శేఖర్ గౌడ్**

(నేలకొండపల్లి-విజయం న్యూస్)
పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూఈనెల 29న ఖమ్మం జిల్లాలో అడుగుపెడుతున్న భట్టివిక్రమార్కకి ఘన స్వాగతం పలకాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అన్నారు. మంగళ వారం నాడు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ సిఎల్పీ నాయకులు మల్లు బట్టివిక్రమార్క గురువారంనాడు సొంత జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంకు సాయంత్రం నాలుగు గంటలకు ప్రవేశిస్తారని కావున జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కనివిని ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలకాలని అన్నారు.

➤ వివరాలు 02లో..

## సామాజిక సేవలో

# నామ దిట్ట



- సామాజిక సేవలో నామ దిట్ట
- నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు
- కార్మిక పక్షపాతి ఎంపీ నామ
- దశాబ్ధకాలంగా ఆటో కార్మికులకు భారీగా ఖాకీ చొక్కాలు
- అమ్మ పేరుతోనూ రెండేళ్లుగా ఆటో కార్మికులకు సేవలు
- కార్మికుల కష్టాలెరిగిన నాయకుడు నామ
- పేదల సేవే నామ ఏకైక లక్ష్యం
- ఖమ్మం టేకులవల్లి అడ్డాలో 212 ఆటో కార్మికులకు ఖాకీ చొక్కాలు వంపిణీ కార్యక్ర మంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు

ఖమ్మం,
జూన్ 27(విజయం న్యూస్):
కార్మికుల కష్ట సుఖాలు ఎరిగిన నాయ కుడు ఎంపీ నామ నాగేశ్వర రావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వ రరావు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం టేకులపల్లిలోని కేసీఆర్ టవర్స్ ఆటో కార్మికుల అడ్డాలో మంగళవారం నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో 212 మంది ఆటో కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో నల్లమల మాట్లాడు తూ ఎంపీ నామ కార్మిక పక్ష పాతి అన్నారు.

➤ వివరాలు 02లో..

# సామాజిక సేవలో నామ దిట్ట

మొదటి పేజీ తరువాయి..

ఎంపీ నామ ఎప్పుడూ కార్మిక పక్షంగా ఉంటూ ఎప్పుడు ఏ కష్టమొ చ్చినా నేనున్నాంటూ వారిని ఆదుకుంటూ భరోసా కల్పించ డం ఆయన నైజమని అన్నారు. తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చరిత్ర నామాది అన్నారు. ప్రజా సేవలకు చిరు నామ నామ అన్నారు. సేవా కార్యక్రమాల్లో ఎంపీ నామ దిట్టా అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు,ఇలా అందరికీ ఏ కష్టమొచ్చినా ట్రస్ట్ నుంచి సేవలు అందిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. గత దశాబ్దానికి పైగానే ఖమ్మం పార్లమెంట్ పరిధిలో పెద్ద ఎత్తున ట్రస్ట్ నేతృత్వంలో ఆటో, హమాలీ కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేయడం ఆనవాయి తీగా వస్తుందని నల్లమల చెప్పారు. గత రెండేళ్లుగా వారి అమ్మగారు నామ వరలక్ష్మీ 'అమ్మ' పేరుతో విస్తృతంగా ఆటో కార్మికులకు ఖాకీ చొక్కాల పంపిణీ చేయడం జరుగు తుందని చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో నామ ముత్తయ్య ట్రస్ట్ 1996 నుంచి క్రియా శీలక పాత్ర పోషిస్తూ ప్రజల జీవితాల్లో మమేకమవు తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న ఎంపీ నామ గొప్ప మానవతావాదిగా అభివర్ణించారు. సమాజంలో యువతకు



సమాన అవకా శాలు కల్పించడంలోనూ ఎంపీ నామ అగ్రభాగాన నిలిచారని అన్నారు. తను సంపాదించిన దానిలో ఎంతో కొంత పేద వర్గాలకు ఖర్చు చేస్తూ ఆద ర్శంగా నిలిచారని అన్నారు. పేదలను ఆదుకోవాలనే ఏకైక లక్ష్యంతో సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా భారీ ఎత్తున ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి వారం లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఘనత నామ నాగేశ్వరరావుకు దక్కుతుందన్నారు. ఇప్పటి వరకు రూ.50 కోట్లకు పైగా విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేద వర్గాలకు పంపిణీ చేసిన చరిత్ర నామాది అని నల్లమల పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు వాకదాని కోటేశ్వరరావు, టేకులపల్లి కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇళ్ల ఇన్చార్జి షేక్ రహీం, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్, టేకులపల్లి అడ్డా



ఆటో వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు పొదిల నాగరాజు, ఉపాధ్యక్షులు ఎండీ యాసిన్, ప్రధాన కార్యదర్శి కొర్రి రామారావు, కోశాధికారి వారా నాగరాజు, కమిటీ సభ్యులు పిల్లి రామకృష్ణ, పొదిల గోపి, వీరారెడ్డి, షఫీ, దుంగ్రోత్ గోపీ, కే.వినయ్, గుంటి శ్రీను, వైబీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తో కలసి నామ పూజలు
## పండరీపురం పర్యటనలో సీఎం కేసీఆర్‌తో కలసి నామ బిజీబిజీ

మంగళవారం నాటి మహారాష్ట్ర పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కనే పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభ లీడర్ నామ నాగేశ్వరరావు కూడా ఉన్నారు. వీరంతా కలసి స్థానికంగా ప్రత్యేకించి,అపూర్వ రీతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని చోట్లా కేసీఆర్ తో కలసి ఎంపీ నామ పాల్గొన్నారు. కేసీఆర్ ఇవాళ ఉదయాన్నే పండరీపూర్‌కు చేరుకుని శ్రీవిట్టల్ రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. దైవ దర్శనం కోసం సీఎం ఆలయం ఆవరణలోని దుకాణ సముదాయాల నడుమ నడుచుకుంటూ వెళు తుండగా ఓ వృద్ధ భక్తుడు ఆయనకు విఠలేశ్వరుడు, రుక్మిణీ అమ్మవార్లతో కూడి ఉన్న ప్రతిమను బహూకరించారు. సీఎం కేసీఆర్ ఎంతో వినమ్రంగా వృద్ధుడి నుంచి ఆ ప్రతిమను స్వీకరించారు. అంతకుముందు ఆలయ సమీపంలో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ శ్రేణులు వాహనం దిగి ఆలయం ఉత్తర ద్వారం దాకా నడుచుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా స్థానికులు సీఎంను చూసేందుకు పోటీపడ్డారు. సీఎం కేసీఆర్ దారికి ఇరువైపున ఉన్న ప్రజలకు అభివాదం చూస్తూ ముందుకు కదిలారని ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు.కాగా ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావును ఘనంగా శాలువాతో సన్మానించారు.

## ఇందిరమ్మ రాజ్యం తెస్తున్న భట్టికి ఘన స్వాగతం పలకాలి

మొదటి పేజీ తరువాయి..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆయన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టాడని పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడుతున్నారో స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకుంటున్నాడని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి తన పాదయాత్ర ద్వారా ఇందిరమ్మ రాజ్యం తెచ్చినట్టు బట్టి కూడా ఈసారి తన పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాడని ప్రజలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమి మేలు జరుగుతుందో వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాడని అన్నారు. భట్టి పాదయాత్ర తర్వాత రాష్ట్రంలో పెద్ద ఎత్తున మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీలో అందరినీ ఒక తాటిపై తీసుకువచ్చిన ఘనత కూడా భట్టిదేనని అన్నారు ముగింపు..

## సభను జయప్రదం చేయండి

జూలై 2న ఖమ్మంలో జరిగే పీపుల్స్ మార్చ్ ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని దీని ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా అని చాటి చెప్పాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మరియు కొంతమంది ముఖ్యమంత్రులు కూడా హాజరవుతున్నారని ఈ ముగింపు సభలో జిల్లా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో వస్తున్నారని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, ఓబీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసపాటీ శేఖర్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్,రూరల్ మండలం ఓబీసీ సెల్ అధ్యక్షులు ఐతగాని అంజయ్య, యస్.సి.సెల్ నాయకులు సూరేపల్లి రవి,సోషల్ మీడియా కో.కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,యాతాకుల శ్రీనాథ్,పగిడిమర్రి అజయ్,మార్తి కోటి,చల్లగుండ్ల భద్రయ్య,రాంబాబు,పెద్దపాక ముత్తయ్య,వంగూరి బాలాజీ, ధరావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# ఇల్లెందులో కోరం కనకయ్యకి ఘన స్వాగతం..!

మొదటి పేజీ తరువాయి..

ఇల్లెందు నియోజకవర్గ, పట్టణ ప్రజలు, అనుచరులు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణ మహిళా నాయకురాళ్ళ ఆధ్వర్యంలో ఘజమాలతో ఘనంగా సన్మానించారు. పట్టణ హమాలీ సంఘం నాయకులు జెడ్పీ చైర్మన్ ని శాలువాలతో సన్మానించి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసారు... అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను ఉద్దేశించి కోరం కనకయ్య ప్రసంగిస్తూ,ఖమ్మం జిల్లా కేంద్రంలో వచ్చే నెల రెండో తేదీన నిర్వహించబోయే భహిరంగ సభకు కార్యకర్తలను, కాంగ్రెస్ పార్టీ అభిమానులను అధిక సంఖ్యలో తరలించాలని పిలుపునిచ్చారు... అనంతరం పట్టణంలోని జెడ్పీ చైర్మన్



క్యాంపు కార్యాలయం నుంచి ద్విచక్ర వాహన ర్యాలీగా బయలుదేరి జగదాంబ సెంటర్ వద్దగల తెలంగాణాతల్లి,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ,వైఎస్సార్, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం నాయకులు అభిమానులు జగదాంబసెంటర్ కూడలి వద్ద భాణాసంచాలు, టపాసులు కాలుస్తూ,జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు.

# ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ఆర్టీసీ సేవలు

### కొత్త బస్సుల కొనుగోలుతో పాటు బస్టాండ్ల సుందరీకరణ
### ఎంజీబీఎస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
### రంగారెడ్డి రీజియన్ పై టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్ష




**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అన్ని చర్యలు తీసుకుంటోందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. మార్కెట్ లో పోటీకి ధీటుగా కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం బస్ స్టేషన్లను అత్యాధునిక హంగులతో సుందరీకరిస్తోందని ఆయన చెప్పారు. గత ఆర్థిక ఏడాదిలో 100 బస్టాండ్లను ఆధునీకరించగా.. ఈ ఏడాదిలో 150 బస్టాండ్లను ఆధునీకరించేందుకు సంస్థ ప్రణాళిక రూపొందించదని వివరించారు. హైదరాబాద్ లోని ఎంజీబీఎస్ ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తో కలిసి తనిఖీ చేశారు. బస్ స్టేషన్ లో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. టీఎస్ఆర్టీసీ ఉచితంగా అందిస్తోన్న టాయిలెట్లను, మంచినీటి సదుపాయాన్ని పరిశీలించారు. ఎంజీబీఎస్ లోని స్టాళ్లను పరిశీలించి.. ఎంఆర్పీ ప్రకారమే వస్తువులను ప్రయాణికులకు విక్రయించాలని సూచించారు. తర్వాత భద్రాచలం వైపునకు వెళ్లే సూపర్ లగ్జరీ బస్సులోని ప్రయాణికులతో ముచ్చటించారు. టీఎస్ఆర్టీసీ కల్పిస్తోన్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి రీజియన్ పై టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్షించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. గత రెండేళ్లలో ఎన్నో వినూత్న కార్యక్రమాలతో సంస్థ ప్రజలకు మరింతగా చేరువ అయిందని అన్నారు. గత ఏడాది రూ.1900 కోట్ల నష్టాన్ని సంస్థకు తగ్గించగలిగామని గుర్తు చేశారు. ప్రయాణికులకు సౌకర్యాల విషయంలో ఏమాత్రం రాజీ పడటం లేదన్నారు. ఇప్పటికే 760 కొత్త బస్సులను కొనుగోలు చేశామని, త్వరలోనే హైదరాబాద్ లో నాన్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందని, మెట్రో, రైల్వే, ఎయిర్ పోర్టు అథారిటీతో అనుసంధానంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు. గత రెండేళ్లుగా సంస్థలోని 45 వేల మంది సిబ్బంది పట్టుదలతో పనిచేస్తున్నారని, వారు నిబద్ధతతో విధులు నిర్వహించడం వల్లే సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇప్పటి వరకు 7 డీఏలను ప్రకటించామని, దాని వల్ల ఒక్కొక్కరి వేతనం 35 శాతం వరకు పెరిగిందని చెప్పారు. ప్రజ రవాణా వ్యవస్థ ప్రజలదేనని, దైనందిన జీవనంలో భాగమైన ప్రజా రవాణా వ్యవస్తును కాపాడుకోవాల్సిన బాధ్యతపై ప్రతి పౌరుడిపై ఉందని గుర్తుచేశారు. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. రెండేళ్లుగా సంస్థను ప్రజలు మంచిగా ఆదరిస్తున్నారని, ఫలితంగా రాబడి కూడా పెరుగుతుందని చెప్పారు. రాబోయే రోజుల్లో అక్యూపెన్సీ రేషియాను 75 శాతానికి పెంచడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని తెలిపారు. ప్రజల నుంచి వస్తోన్న స్పందనను బట్టే కొత్త కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నామని వివరించారు. భక్తుల సౌకర్యార్థం త్వరలోనే మహారాష్ట్రలోని షిర్డీ, ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలానికి టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా జులై 3న తమిళనాడు అరుణాచలంలో జరిగే గిరి ప్రదర్శన ప్యాకేజీకి భక్తుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని చెప్పారు. ఇప్పటికే 9 బస్సుల్లో సీట్లు నిండాయని, త్వరలోనే మరికొన్ని బస్సులను ఏర్పాటు చేస్తామని వివరించారు.ఒకవైపు టికెట్ ఆదాయాన్ని పెంచుకుంటూనే.. మరోవైపు టికెటేతర ఆదాయంపై సంస్థ దృష్టి సారించిందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే జీవా వాటిల్ బాటిళ్లు, స్నాక్ బాక్స్ తో పాటు పెట్రోల్ బంక్ల ఏర్పాటు, లాజిస్టిక్స్ కార్గో సేవలను అందిస్తున్నామని వివరించారు.

**ఎంజీబీఎస్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన మంత్రి పువ్వాడ.**

హైదరాబాద్ ఎంజీబీఎస్ ప్రాంగణంలో టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలతో ముచ్చటించారు. అనంతరం వారికి పండ్లు, జ్యూస్ ను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 101 ప్రాంతాల్లో సామాజిక బాధ్యతగా టీఎస్ఆర్టీసీ మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని 8 వేల మంది సిబ్బంది రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారని, వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, దానం ఒక్కటే మార్గమని అన్నారు. అంతకముందు ఎంజీబీఎస్ ప్రాంగణంలో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమాల్లో టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పురుషోత్తం, మునిశేఖర్, కృష్ణకాంత్, రంగారెడ్డి ఆర్ఎం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా మంత్రి పువ్వాడ

### పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థికసహాయాన్ని అందజేసిన పీఏ రవికిరణ్



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రఘునాథపాలెం మండలం సుకునితండా గ్రామంలో,వాంకుడోత్ తండాలో మరియు రజబ్ అలీ నగర్లో మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భూక్య కాంత,వాంకుడోత్ భాస్కర్, బోడ అచ్చమ్మ మృతిచెందిన నేపథ్యంలో వారి మృతిదేహాలకు పూలమాలలు వేసి వారి కుటుంబాలకు పువ్వాడ ఫౌండేషన్ ద్వారా కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థికసహాయాన్ని మంత్రి పువ్వాడ పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ అందజేశారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నివిధాలుగా అండగా ఉంటారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అఫ్జల్, మండల పార్టీ అధ్యక్షులు వీరునాయక్,ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, రాజానాయక్, సర్పంచ్ కాంతి, శంకర్ ,ప్రసాద్, తారదేవి, బాబు, కొట్యా, హేమ, పంతులు, శివాలాల్, నన్యా, శ్రీను, తార చంద్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి రెడ్డి ప్రపంచం, స్వచ్ఛంద సంస్థ చేయూత

### - సంస్థ ద్వారా నిరుపేదలకు చేయుత

**చంద్రుగొండ జూన్ 27(విజయం న్యూస్)**

అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటరమణ, భర్త దుర్గారావు గత నెల క్యాన్సర్ వ్యాధితో మరణించాడు, వారికి ఇద్దరు పిల్లలు, వారి కుటుంబాన్ని పెద్దదిక్కు కావడంతో ఆ కుటుంబం యొక్క బాధలను గమనించిన రెడ్డి ప్రపంచం స్వచ్ఛంద సంస్థ భద్రాద్రి జిల్లా ప్రతినిధులు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ , చంద్రుగొండ సబ్ ఇన్స్పెక్టర్ గొల్లపల్లి విజయలక్ష్మి చేతుల మీదుగా 20వేల రూపాయలను మంగళవారం జూలూరుపాడుసర్కిల్ కార్యాలయంలో వెంకటరమణ కుటుంబానికి అందజేశారు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి ప్రపంచ ప్రతినిధులకు పోలీసు వారికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మూల పోచారం పాఠశాలలను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి

**ఏన్కూరు జూన్ 27 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం మూల పోచారం ఆశ్రమ పాఠశాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావిద్ పాషా మంగళవారం పరిశీలించారు. మరుగుదొడ్లు, స్నానాల గదులు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రాందాస్, వార్డెన్ బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం

**ఏన్కూరు జూన్ 27(విజయం న్యూస్):**

మండల పరిధిలోని రాయమాదారం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర మంగళవారం ఏన్కూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఆయుర్వేద వైద్యం పట్ల వారికి అవగాహన కల్పించి కరదీపికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.శంకర్ ఫార్మసిస్ట్ ఎస్.అరుణ, ఎస్ ఎన్ ఓ శైలజ, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్, ప్రశాంతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఈపీ టెక్నిషన్ల ట్రాన్స్ఫర్ కౌన్సిలింగ్ వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నాం..

**మణుగూరు జూన్ 27 (విజయం న్యూస్)**



సిఐటియు రేపు జరగవలసిన ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సిలింగ్ వాయిదా వేయడాన్ని ఈరోజు సిఐటియు ఆఫీసులో జరిగిన సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం ఖండించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈపీ టెక్నీషియన్లకు బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించకుండా వారిని యాజమాన్యం చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నది ఇప్పటికైనా స్పందించిన యాజమాన్యం రేపు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని సర్కులర్ జారీ చేసినది అనుకోకుండా నిన్న సాయంత్రం కౌన్సిలింగ్ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించినది. కానీ ఏ కారణంతో వాయిదా వేస్తున్నారు తెలియని అయోమయంలో టెక్నీషియన్స్ మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు వారి కుటుంబాలు ఒకచోట ఉద్యోగాలు మరొకచోట చేస్తూ మానసిక వేదనకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించాలని త్వరగా కౌన్సిలింగ్ తేదీలను ప్రకటించాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం .ఇప్పుడు స్కూల్స్ రీఓపెనింగ్ అయ్యే టైంలో పెడితే వారి పిల్లల భవిష్యత్తు కూడా కుదురు పడుతుందని కావున వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుచున్నాము. ఈ సమావేశంలో ప్రసాద్, లక్ష్మణరావు, రామ్మూర్తి ,విల్సన్ రాజు ,పారుపల్లి శంకర్, మల్లయ్య ,నరసింహారెడ్డి ,బిక్షపతి ,బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు పలువురి రాజీనామా

**తల్లాడ జూన్ 27 (విజయం న్యూస్)**

కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి శీనన్న కోరం కనకయ్య బాటలో నడుస్తామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వందలాది కుటుంబాలు రాజీనామాలు చేశారు. ఈ నేపథ్యంలో రుక్కి తండా గ్రామ పంచాయతీ పరిధిలో గల బండిపాడు గ్రామం నుండి దాదాపు20కుటుంబాలు బిఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మిగులు బడ్జెట్ 16 వేల కోట్ల రూపాయలు ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఐదు లక్షల అప్పుల రాష్ట్రంగా చేసి ప్రతి వ్యక్తి పై లక్ష రూపాయలు భారంవేసిన కెసిఆర్ ను ఏది ఏమైనా గద్దె దించాలని సంకల్పంతో తెలంగాణలోని ప్రతి విద్యార్థి ఉద్యోగి మేధావి, రైతులు కార్మికులు కర్షకులు సిద్ధమయ్యారని, ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీను అన్నను తడిగుడ్డతో గొంతు కోసి నమ్మకద్రోహం చేసి నందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. శ్రీనన్న బిఆర్ఎస్ కు ఏదైతే సవాల్ విసిరారో దానికి భయపడిన అధికార పార్టీ నాయకులు శీనన్న వెంట తిరుగుతున్న నాయకుల్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని, వారి ఆటలు కేవలం ఇంకా మూడు నెలలు మాత్రమే సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బానోతు నరసింహ నాయక్. శీలం.



పుల్లయ్య. బండి ఉపేందర్.బండి ఎల్లయ్య.లక్ష్మీ నర్సు. పాటిబండ్ల ప్రసాద్. బి. నాగేంద్రబాబు మాజీ ఉపసర్పంచ్ జాటోతు రామా.గుగులోతు లాల్ సింగ్. బాసు.సక్రు రామారావు. బానోతు సక్రు.సతీష్. గుగులోతు లచ్చిరాం. మాజీ వార్డ్ మెంబర్ పద్మ. పంతులు. కే నరసింహారావు. బోళ్ల కృష్ణ. టీ. వెంకన్న.తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు గ్రామపంచాయతీ వర్కర్ల ఆందోళన

**ఏన్కూరు జూన్ 27 (విజయం న్యూస్)**



తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గ్రామ పంచాయతీ వర్కర్లు ఏన్కూరులో ఆందోళన చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచాలని, వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.22,500 ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎండిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, భూదురు గాంధీ, ఇల్లూరి బిక్షమయ్య,అద్దంకి ముత్యాలరావు, కురువెళ్ళ గోపయ్య,రాములు, సక్కు,రవి, కృష్ణార్జునరావ్ పాల్గొన్నారు



# ఏన్కూరులో విత్తన దుకాణాల తనిఖీ

**ఏన్కూరు జూన్ 27 (విజయం న్యూస్)**

ఏన్కూరులోని పలు విత్తన దుకాణాలను ఏడిఏ బాబురావు, ఏవో నరసింహారావులు తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌లను, విత్తన ప్యాకెట్ల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడి ఏ బాబురావు మాట్లాడుతూ విత్తన ప్యాకెట్లకు సంబంధించిన వివరాలు అన్ని సక్రమంగా ఉన్నాయన్నారు. జిఓటి ప్రకారం జరుగుతున్నాయన్నారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మే వారిపై, లైసెన్సులు లేకుండా అమె వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల తమ దగ్గర బిల్లులు ఉంచుకోవాలని, మొలక శాతం రాకపోయినా, పూత కాత రాకపోయినా తమకు ఫిర్యాదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

# అభివృద్ధి పదంలో మణుగూరు..

## ఎంపిటిసిలు, సర్పంచ్‌ల సమావేశంలో జడ్పిటిసి పోషం..



**మణుగూరు జూన్ 27 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలంలోని బిఆర్‌యస్ పార్టీ ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల సమావేశం జడ్పిటిసి కార్యాలయంలో జడ్పిటిసి పోషం నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పోషంనరసింహారావు మాట్లా డుతూ తెలంగాణ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు, ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు కృషితో గ్రామ పంచాయతీల అభివృద్ధికి, మేజర్ గ్రామ పంచాయతీల నుంచి మొదలుకొని చిన్న పంచాయతీలు తాండలవరకు సొంత కార్యాలయంలుకు నిధులు మంజూరు, ఒక్క ఒక్క గ్రామ పంచాయతీకి 10 లక్షలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పదంలో నిలిపారు అని కొనియాడారు. అదేవిదంగా మండలపరిషత్ లకు కూడ అధిక మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి పరిచరన్నారు, మణుగూరు మండలంలో సిసి రోడ్లు, సైడు డ్రైన్లు దాదాపు అన్నీ పూర్తి కావచ్చాయని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి కారం విజయకుమారి, ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు గుడిపూడి కోటేశ్వరరావు, ఎంపిటిసిలు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పొలాలకు వెళ్లే రోడ్డును బాగు చేసుకున్న రైతులు

**ఏన్కూర్ జున్ 27 (విజయం న్యూస్ )**

ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తమ పొలాలకు వెళ్లే రోడ్లను బాగు చేసుకున్న ఓ గ్రామ రైతులు. వివరాల్లోకి వెళితే ఏనుకూరు మండలం గార్ల ఒడ్డు గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలకు వెళ్లే రోడ్లను బాగు చేసుకుంటున్నారు. వర్షాకాలంలో పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులుపడాల్సి వచ్చింది.ఆ ఇబ్బందులు పడకుండా రైతులంతా కలిసి రోడ్డును బాగు చేసేందుకు ముందుకు వచ్చారు. సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ భుక్య లాలు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం పొలాలకు వెళ్లే రోడ్డును బాగు చేసుకున్నారు.



# విజబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణ

## అక్రమ రవాణా కట్టడికి సరిహద్దులలో ఆరు చెక్ పోస్ట్ లు
## రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారిని రక్షించేందుకు శిక్షణ కార్యక్రమాలు
## ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా వుండాలి
## ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి రివార్డులు
## నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్



**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ తో పాటు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల ద్వారా కట్టడి చేయాలన్నారు. ఏసీపీలు తరచూ చెక్ పోస్ట్‌లను సందర్శించి తనిఖీ చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరస్తుల కదలికపై నిఘా ఉండాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా విధిగా హోటల్స్, లాడ్జీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. కూసుమంచి నుండి ఖమ్మం రూరల్ వరకు శ్రీశ్రీ సర్కిల్ నుండి తల్లాడ వరకు, తిరుమలాయపాలెం రోడ్డు , తల్లాడ నుండి సత్తుపల్లి వరకు ఇల్లందు రోడ్డు కామేపల్లి వరకు అయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారుల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా వున్న నేపథ్యంలో బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని ఫాస్ట్ ఎయిడ్, సిపీఆర్ ద్వారా రక్షించేందుకు, అదేవిధంగా అత్యవసర, మెడికల్ సర్వీసులకు సమాచారం ఇచ్చేందుకు రహదారుల వెంటా వున్న పెట్రోల్ బంక్‌లు, హోటల్స్, దుకాణాలు, డాబాల యజమానులకు అందులో పనిచేస్తున్న కార్మికులకు ప్రధమిక చికిత్స, సిపీఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించటంతో పాటు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా వుండాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి పరిపాలనా పరమైన ముందస్తు ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, క్షేత్రస్థాయిలో ఎంతమంది సిబ్బందిని విధుల్లో పెట్టాలి తదితర అంశాలపై పూర్తి స్పష్టత కలిగి ఉండాలని పెర్కొన్నారు. సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టతతో ఉండాలన్నారు.ఎన్నికల సంబంధిత పాత నేరాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు అవగాహన వుండాలని అన్నారు. జిల్లాలో 163 కేంద్రాలలో జరగనున్న గ్రూప్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫంక్షనల్ వర్టికల్ అమలలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఏఎస్పీ అవినాష్ కుమార్, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు ప్రసన్న కుమార్, గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, వెంకటస్వామి, వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నేత్రానందపర్వంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవము



**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం కాలవొడ్డు మున్నేర్ బ్రిడ్జి ప్రాంతంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా ఆషాడం మాసం రెండవ మంగళవారాని పురస్కరించుకుని రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణని అంగరంగ వైభవంగా మంగళ స్థానాలతో, ముత్యాల తలంబ్రాలతో, అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మేళ తాళాల నడుమ కన్నుల పండువగా జరిగిందని, ఆలయ పూజారి ఉప్పిసాయి తెలిపారు.





ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వచ్చిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య ,చేతుల మీదుగా మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారుగా 1500 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రవి, యాదగిరి, సైదులు చౌదరి, శివ, సాయి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణాయుత పని విధానానికి నిదర్శనం ప్రసాద్

### - సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యాలయ అకౌంటెంట్ వీడ్కోలు సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

**ఖమ్మం, జూన్ 27(విజయంన్యూస్):**

క్రమశిక్షణాయుత పని విధానంతో ప్రసాద్ గారు ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. పార్టీ కార్యాలయ అకౌంటెంట్‌గా 15 ఏళ్ల పాటు సమర్ధవంతంగా పనిచేశారని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన ప్రసాద్ రావు వీడ్కోలు సమావేశంలో పోతినేని మాట్లాడారు. ఆదర్శ పని పద్ధతులతో పార్టీ ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దారని చెప్పారు. ప్రజా ఉద్యమాల నిర్మాణంలో పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న సందర్భంలోనూ ప్రసాద్ ఆర్థికపరమైన ఆటుపోట్లు ఎదురుకాకుండా అకౌంట్స్‌ను సమర్ధవంతంగా నిర్వహించారని చెప్పారు. 2008లో పార్టీ కార్యాలయం ప్రారంభించినప్పుడు అప్పటివరకు అకౌంటెంట్‌గా ఉన్న నాయకుడు వైదొలగడంతో ఆ బాధ్యతలు ఎవరికి ఇవ్వాలనే ప్రశ్న ఉత్పన్నమైందన్నారు. అటువంటి సమయంలో నాయకుల సూచన మేరకు ప్రసాద్‌రావుకు బాధ్యతలు అప్పగించామని, అప్పటికి ఆయనకు అకౌంటెంట్‌గా ఎలాంటి అనుభవం లేనప్పటికీ ఎంతో ఉన్నతంగా విధుల్ని నిర్వహించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి పార్టీ మహాసభ 2012లో ఖమ్మంలో నిర్వహించినప్పుడు గానీ, ముదిగొండ భూపోరాట అమరుల కుటుంబాల కోసం నిధులు సమీకరించినప్పుడు గానీ, 10 టీవీ షేర్ హోల్డర్లకు డబ్బులు ఇచ్చినప్పుడు కానీ... అనేక పర్యాయాలుగా జరిగిన ఎన్నికలప్పుడు, బోడెపూడి విజ్ఞాన కేంద్రం నిర్వహణ, కరోనా సమయంలోనూ పార్టీ ఆర్థిక వ్యవహారాలలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రసాదరావు సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. అందుకే సన్మానాలు సత్కారాలకు కమ్యూనిస్టు పార్టీలు ప్రాధాన్యత ఇవ్వనప్పటికీ ప్రసాద్ లాంటి వ్యక్తిని సత్కరించాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రసాద్ రావు- రమాదేవి దంపతులు శేష జీవితాన్ని ఆనందమయంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీవీకే బాధ్యులు వై. శ్రీనివాసరావు, ఎం.సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, శివన్నారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరుడు మృతి

### నివాళులర్పించిన పోతునేని సుదర్శన్, నున్న నాగేశ్వరరావు..

**(కూసుమంచి-విజయంన్యూస్)**



సిపిఎం సానుభూతిపరుడు, సిపిఎం మండల కమిటీ సభ్యుడు మూడు గన్యా నాయక్ తండ్రి మూడు బద్దు నాయక్ (60) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మృతుడికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ ,బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం, ఎర్ర శ్రీనివాసరావు, బసిరుద్దీన్, టి లింగయ్య, సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి,మండల కమిటీ సభ్యులు మల్లెల సమ్మతరావు, తోటకూరి రాజు, గంగాధర్,కర్ణ బాబు, గిరిజన సంఘం నాయకులు భూక్యా కృష్ణ నాయక్, హలవత్ బాసు నాయక్, బానోతు జ్యోతి, గుగులోతు వీరు నాయక్,హలవత్ చాంప్లా నాయక్, హరిలాల్, సైదులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు



# ఇల్లందు ఏరియాలో స్వచ్ఛత పక్వాడా-2023 నిర్వహణ

**(ఇల్లెందు-విజయం న్యూస్)**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 16 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు సింగరేణి సంస్థ అన్ని ఏరియాల వ్యాప్తంగా 'చేయి చేయి కలుపుదాం-స్వచ్ఛ ఉద్యమం చేపడదాం' అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవాలను పురస్కరించుకుని ఇల్లందు ఏరియా లోని జె. కె. ఉపరితల గని, జి.యం కార్యాలయం, జె.కె కాలనీ, రొంపేడు గ్రామాలలో స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని స్నేహ, భాషా కళా బృందంచే దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జి.యం జాన్ ఆనంద్ మరియు సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ లు ముఖ్యఅతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ ఒక గొప్ప కార్యక్రమం అని, స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో స్వచ్ఛత మరియు పరిశుభ్రత ముఖ్య భూమిక పోషిస్తుందని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే మన ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ విధిగా తమ గృహాలను ఏ విధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అదే విధంగా స్నేహ మరియు భాషా కళా బృందం చే దృశ్య మాధ్యమం ద్వార ప్రజలకు, ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కళ ద్వార పరిశుభ్రత పై అవగాహన కల్పించడం వలన కార్యక్రమం యొక్క ప్రభావం ప్రజలపై ఎక్కువగా ఉండి అందరూ పరిశుభ్రత చర్యలు పాటిస్తారని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహనరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జెకె ఓ సి మేనేజర్ పూర్ణచందర్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, డివైపియం శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రంగ నాథ్, సేవా సెక్రటరీ విజయ, సులక్షణ, ఇతర సేవా సభ్యులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కాంగ్రెస్ గూటికి అంటూ ప్రచారం

**తప్పుడు వార్తలంటూ కొట్టి పారేసిన మాజీ సర్పంచ్**

**(నేలకొండపల్లి-విజయం న్యూస్)**

నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారని, ఆయన మాజీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో ముమ్మరంగా ప్రచారం జరిగింది. వందలాధి గ్రూపుల్లో ఈ వార్త చెక్కర్లు కొట్టింది.. ఎమ్మెల్యే కందాళకు షాక్.. మాజీ సర్పంచ్ జంప్ అంటూ కొన్ని వాట్సఫ్ గ్రూపుల్లో, త్వరలో కాంగ్రెస్ గూటికి నేలకొండపల్లిమాజీ సర్పంచ్ అంటూ మరో కొన్ని వాట్సఫ్ గ్రూపుల్లో, పొంగులేటి వెంట మాజీ సర్పంచ్ అంటూ కొన్ని గ్రూపుల్లో చెక్కర్లు కొట్టింది. దీంతో ఆ ప్రచారం కాస్త బీఆర్ఎస్ పార్టీ నాయకులకు చేరగా, చివరికి మాజీ సర్పంచ్ దాకా వెళ్లింది. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, టిఆర్ఎస్ పార్టీని వీడిది లేదని తెల్చి చెప్పారు. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తున్నాను అని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇకనైనా ఆ తప్పుడు ప్రచారాన్ని ఆపాలని నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సోషల్ మీడియాలో పోస్ట్ లను షేర్ చేశారు. అయితే ఈ వార్త మాత్రం పాలేరు నియోజకవర్గంలో హల్ చల్ గా మారిందనే చెప్పాలి.

# సత్తుపల్లిలో ముగిసిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర

- **సంభానికి అడుగడుగున నిరాజనాలు**
- **నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజల నుండి లభించిన అనూహ్య స్పందన**
- **మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలు తెలుసుకొంటూ గడప గడపకు సాగిన యాత్ర**
- **కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం**



**(సత్తుపల్లి-విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలో మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర నేటితో 60 రోజులకు చేరుకొని దిగ్విజయంగా ముగియడం జరిగింది. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో ఫిబ్రవరి 6వ తేదిన ప్రారంభమైన ఈయాత్రకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రజలు బ్రహ్మరథం పట్టగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలు చేపట్టి మండుటెండలను సైతం లెక్కచేయకుండా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయా గ్రామ సమస్యలు తెలుసుకొంటూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన సంక్షేమపథకాలను గుర్తుచేస్తూ, వచ్చే ఎన్నికల్లోకి చేయబోవు హామీల గురించి ప్రతి ఒక్కరికీ విపులంగా తెలియపరచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ నేడు కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామప్రజలు మాజీమంత్రి సంభానికి ఘనస్వాగతం పలికి భారీ ఊరేగింపు నిర్వహించగా తదుపరి జరిగిన సభలో ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడారు. కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య చేయలేదని, ఫీజ్ రీయంబర్స్ మెంట్ అమలు కాలేదని, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు అమలు కాలేదన్నారు. ముఖ్యంగా ఎన్నికల ముందు హామినిచ్చిన రైతు రుణమాఫీ నేటి వరకు అమలు చేయలేకపోయారని ఆరోపించారు. 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు, బీఆర్ఎస్ నేతల జేబులు నింపుతూ అవినీతిమయంగా మారిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలంటూ ఆరోపించారు. కేవలం ఓట్ల కోసమే తీసుకువచ్చిన దళితబంధు పథకమని దుయ్యబట్టారు. ఉద్యోగుల ఆశలను నీరుగార్చిన సీపీఎస్ రద్దు, పాతపెన్షన్ అమలుకు నోచుకోలేదన్నారు. టీఆర్ఎస్ కార్మికులపై ప్రభుత్వ ఉక్కుపాదం మోపిందని, వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ దశాబ్దికాలంలో ఖమ్మం జిల్లాలో ఎన్ని సాగునీటి ప్రాజెక్టులు కట్టించారో జవాబు చెప్పాలి. కనీసం అదనంగా ఒక్క ఏకరాకైనా నీళ్ళిచ్చారా...?అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర జడ్పీటీసీ సంఘం అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, స్టేట్ ఎస్సీ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు ,సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివా వేణు, రామిశెట్టి మనోహర్, బైరెడ్డి నరసింహా రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట రెడ్డి, పోతురాజు నరేంద్ర, కొండా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, దగ్గుల రఘుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెలికాని రాజబాబు, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, కుమారి, తోట రాజేష్, పార్టీ అను బంధ సంఘాలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్...**

**ఘనంగా ప్రారంభమైన రెండు రోజుల సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు..**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారంలో ఎర్రజెండా పార్టీ ఎప్పుడు ముందే ఉంటుందని, బుజ్జావా పార్టీలు మాత్రం ప్రజల సమస్యలను పట్టించుకోవని, ఎప్పుడు మోసపూరితమైన హామీలతో ప్రజలను మోసం చేస్తూ.. ప్రజా సమస్యలను రెట్టింపు చేయడంలో ఆ పార్టీలు ముందు ఉంటాయని, సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం సిపిఎం పార్టీతోనే సాధ్యమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ఎస్. వి .ఎస్. కళాశాల ప్రాంగణంలో సిపిఎం పార్టీ సభ్యులకు రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు మొదటి రోజు ఉత్సాహపూరితమైన వాతావరణంలో తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి.ముందుగా పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఎర్ర జెండాను సిపిఎం సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం




శిక్షణ తరగతులను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు ఎర్రజెండా అనే ముందు ఉంటుందని, బూర్జువా పార్టీలు ప్రజా సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయని, ప్రజా సమస్యల పరిష్కారం ఎప్పుడైనా, ఎక్కడైనా ఎర్రజెండాతోనే సాధ్యమవుతాయని ఆయన అన్నారు. అనంతరం క్లాసులు ప్రారంభించారు. అకాడమిక్ సెల్ జిల్లా నాయకులు ఎస్. కె రఫీ మొదటి క్లాస్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై తరగతులను బోధించారు. సాయంత్రం జరిగిన క్లాసులో పార్టీ విశిష్టత, పార్టీ నిర్మాణం కార్యక్రమాలపై సిపిఎం రాష్ట్ర నాయకులు పి. సోమయ్య శిక్షణ తరగతులు బోధించారు. సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణ తరగతుల్లో ప్రిన్సిపాల్గా శీలం గురుమూర్తి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ వీటి సరళ, బషీరుద్దీన్, జి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు టి లింగయ్య, మండల కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు

# అనుమతి లేని వెంచర్లు అక్రమాల పుట్టలు



- కనుమరుగవుతున్న సాగు భూమి
- కాగితాలపైనే లే అవుట్
- భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి
- మోసపోతున్న కొనుగోలుదారులు
- అధికారులకు తెలిసినా పట్టించుకోని వైనం

(నేలకొండపల్లి-విజయం న్యూస్)

**అధికారులు సహకరిస్తే అక్రమాలకు అడ్డేముంటుంది..? ప్రభుత్వ నిబంధనలతో, అనుమతులతో పనేముంటుంది..? దొంగలు, దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా ఉంది ఇక్కడి రియల్ఎస్టేట్ వ్యాపారం.. రియల్ వ్యాపారులు జనం ఆకాంక్షను పెట్టుబడిగా పెట్టి కోట్లు గడిస్తున్నారు.. ఇబ్బడి ముబ్బడిగా అనుమతి లేని వెంచర్లను తెరమీదకు తెస్తున్నారు.. పంచ రంగుల కరపత్రాలతో ప్రచారం చేసి ప్రజలను మోసగిస్తున్నారు.. వీటిని నివారించాల్సిన రెవెన్యూ అధికారులు రియల్ మాయలో పడి కళ్లు మూసుకుంటున్నారు... పూర్తి వివరాల్లోకి వెళ్తే**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రానికి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఖమ్మం – కోదాడ జాతీయ రహదారి పక్కన పలు సర్వే నెంబర్లలో సుమారు 10 ఎకరాల్లో ఓ భారీ నాన్ లేఅవుట్ తో వెంచర్ నిర్మాణం చేస్తున్నారు. డిటిసిపి లే అవుట్ అంటూ ప్రచారం జరుగుతోంది.. త్వరలోనే మరో నలబై ఎకరాలు కొనుగోలు చేసి మొత్తం 50 ఎకరాల్లో ఓ దేవుడి పేరుతో ఇంటి నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.. అయితే అక్కడ డీటీసీపీ అనుమతి ఉందో..? లేదో తెలియదు కానీ.. ప్రభుత్వ నిబంధనలు మాత్రం తుంగలో తొక్కుతున్నట్లు తెలుస్తోంది.. ఈ విషయంపై కొన్ని ఆరోపణలు వచ్చిన వాటి గురించి అధికారులు పట్టించుకోవడం లేదనేది సమాచారం. అలాగే నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఇలాంటి వెంచర్లు వెలుస్తున్నాయి. మండల కేంద్రంకు అతి దగ్గర నుంచి జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుండటంతో ఆ రహదారి వెంట భూములకు రెక్కలొచ్చాయి. భారీగా కోట్లలో ఎకరం ధర పలుకుతోంది. దీంతో రియల్ వ్యాపారులు ఆ ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేసి రియల్ వ్యాపారాలు చేస్తున్నారు. పంట భూములు, వరి పోలాలను కొనుగోలు చేసి కన్వర్షన్ లేకుండానే ఇష్టానుసారంగా రియల్ వ్యాపారం చేస్తున్నారు. అయితే ఈ రియల్ వ్యాపారంపై అధికారుల పర్యవేక్షణ లోపించందని పలువురు ఆరోపిస్తున్నారు.

## కనుమరుగవుతున్న సాగుభూమి

ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన రియల్ వ్యాపారం ఇప్పుడు పల్లెలకు విస్తరించింది. దీంతో పల్లెల్లో పచ్చని పంట పొలాలు కనుమరుగవుతున్నాయి. వ్యవసాయ భూములన్నీ రియల్ దెబ్బకు మాయమవుతున్నాయి. వివిధ పంటలు పండే భూములు వెంచర్లు, లేఅవుట్లుగా మారుతున్నాయి. రహదారుల వెంట ఉండే పంట పొలాలను రియల్ వ్యాపారులు కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చుతున్నారు. ధర బాగానే రావడంతో రైతులు కూడా వాటిని అమ్ముకుంటున్నారు. దీంతో సాగు భూమి కనిపించకుండా పోతోంది. ఇది ఇలాగే కొనసాగే రాభోయే రోజుల్లో ఆహార సమస్య ఉత్పన్నం అయ్యే పరిస్థితి ఉంది.

## అందమైన బ్రోచర్లతో ఎర

కొందరు రియల్టర్లు కొత్త మోసాలకు దిగుతున్నారు. వెంచర్ పూర్తి కాకుండానే అందమైన బ్రోచర్లు తయారు చేసి కస్టమర్లను బుట్టలో వేసుకుంటున్నారు. మా వెంచర్ దెగ్గరలో రైల్వే స్టేషన్, బస్టాండ్ వస్తుందని, బౌద్ధ స్థూపానికి, ప్రకృతి వైద్య శాలకు దగ్గరలో ఉందని, త్వరలోనే నేలకొండపల్లి మున్సిపాలిటీ గా మారుతుందని బ్రోచర్లను డిజైన్ చేసి ప్రచారం చేపడుతున్నారు. ఈ బ్రోచర్లను చూసిన కొందరు కొనుగోలుదారులు వెంచర్లను వెతుక్కుంటూ వస్తున్నారు. తీరా బ్రోచర్లో చూపిన అడ్రసకు వస్తే అక్కడ వీళ్ళు చెప్పినవి కానరాకపోవడంతో వెనుదిరిగి పోతున్నారు.

## కాగితాలపైనే లే అవుట్..?

కాగితాలపైనే లే అవుట్ గీసి అక్రమ వెంచర్లు చేస్తూ ప్రజల ఆకాంక్షనే పెట్టుబడిగా పెట్టి ఆకాశాన్ని అరచేతిలో చూపిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లు దండుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా అక్రమ భూ దందా జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారుల్లో పట్టింపు లేదని వారి అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

## అధికారులకు తెలిసినా పట్టించుకోని పరిస్థితి

నాలా కన్వర్సన్ కాకున్నప్పటికీ వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చేస్తున్న విషయం ఆయా శాఖల అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. వ్యాపారులు వెంచర్ లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండానే ప్లాట్లు విక్రయిస్తున్నారు. ఆ ప్లాటను కొనుగోలు చేసిన వారు నష్టపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేనే గుసగుసలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులకే అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకోనే అధికారం ఉంటుంది. కాబట్టి ఆయా శాఖల అధికారులు స్పందించి ఇలాంటి వెంచర్లపై వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్‌లో భారీగా చేరికలు
- చింతకాని మండలం వందనంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు
- భాష ఆధ్వర్యంలో 50 కుటుంబాలు చేరిక..
- కండువ కప్పి స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ
- రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది: సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు సతీమణి మల్లు నందిని విక్రమార్క





(మధిర/చింతకాని-విజయం న్యూస్)

మధిర నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో మధుర నియోజక వర్గం చింతకాని మండలం కొంతమంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సుమారు 50 కుటుంబాలు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సెల్పీ నేత మధిర ఎమ్మెల్యే బట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క కండువా కప్పి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మధిర ఎమ్మెల్యే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రం ప్రజల్లో మార్పు సుస్పష్టంగా కనిపిస్తుంది అందుకు నిదర్శనమే వందనం గ్రామంలో భాషా ఆధ్వర్యంలో చేరికలు అని అన్నారు.

### ప్రజల కోసమే భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారు...

నాడు రాజన్న రాష్ట్రం మొత్తం తిరిగి ప్రజల బాధలు తెలుసుకొని వారికి ఏమి కావాలో అవి ఇచ్చారు అలాగే భట్టి కూడా పేదల కష్టాలు తెలుసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు కోసమే ఎంత కష్టమైనా, కాళ్ళకు బొబ్బలు ఎక్కినా కూడా భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం లో బీఆర్ఎస్ ను,కేంద్రంలో బీజేపీ నీ దించాలి అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.మహిళలకు గ్యాస్ ధర తగ్గాలి అన్నా,రైతులకు రుణమాఫీ కావాలి అన్నా యువతకు ఉద్యోగాలు కావాలి అన్నా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలి అని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి చేసింది అంటే భట్టి విక్రమార్క అని, తెలంగాణ రాష్ట్రం మొత్తం భట్టి వైపు చూస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తీసుకొచ్చే సత్తా భట్టికే ఉన్నదన్నారు. అందుకు మధిర ప్రజానీకం మొత్తం ఆయన చేస్తున్న పాదయాత్ర ముగింపు సభ కు భారీగా కదలిరాలని పిలుపునిచ్చారు. భట్టి పాదయాత్ర తోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది అని రాష్ట్రం మొత్తం మారుమోగుతోంది అందుకు అనుగుణంగానే పార్టీలో భారీ చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం,వందనం అభివృద్ధి భట్టి వలనే అయిందని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రాబల్యం పెరిగిందని, భట్టి పాదయాత్ర కు ముందు తరువాత అనేలా ఉన్నదన్నారు.నాడు మంత్రి పదవి రాలేదు అని తెలంగాణ ఉద్యమం కెసిఆర్ కి గుర్తుకు వచ్చిందన్నారు.తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ లో పార్టీ విలీనం చేస్తా అన్నాడు,దళిత ముఖ్యమంత్రి అన్నాడని, కానీ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ ను కాదని ప్రజలు కెసిఆర్ ను నమ్మి మోస పోయారని ఆరోపించారు.దళితులు రాష్ట్రం పలించలేరు అని కెసిఆర్ నే ముఖ్యమంత్రి అయ్యాడని, కెసిఆర్ హామీలు అన్ని విస్మరించాడని ఆరోపించారు. కెసిఆర్ గుంట నక్క మాదిరి ప్రజలను మోసం చేశాడని, 5లక్షల కోట్ల అప్పు చేశాడని విమ్మర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని,ప్రజల సమస్యలు తీర్చడానికే వారి సమస్యలు తెలుసుకొని రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏమి చేయాలి అనే దానికి భట్టి పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 500 వందలకు గ్యాస్ ఇస్తాం రైతులకు 2 లక్షల రుణమాఫీ ,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, పేదలకు ఇండ్లు, వడ్డీ లేని రుణాలు,9 రకాల సరుకులు ఇస్తామన్నారు. అభివృద్ధి చేయాలి అంటే కాంగ్రెస్ మాత్రమే సాధ్య మని స్పష్టం చేశారు.ఈ వందనం లో అభివృద్ధి కూడా కాంగ్రెస్ వలనే భట్టి విక్రమార్క వలనే జరిగిందని, చాలా మంది నాయకుల వలన సాధ్యం కానీ వందనం కొదుమురు లిఫ్ట్ భట్టి తేచ్చారని గుర్తు చేశారు. ఎక్కడో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీళ్ళు లిఫ్ట్ ద్వారా పొలాల్లో పాటించిన ఘనత భట్టిదేనని కొనియా డారు...భట్టి పాదయాత్ర ముగింపు బహిరంగ సభకు వందనం గ్రామం నుండి భారీగా కదలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో..జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, బాషా, పాశం సంజీవ రెడ్డి, ఆవుల ఐతం రాజు, తదితరులు పాల్గొన్నారు...



## ముత్యాలగూడెం సర్పంచ్ బీఆర్ఎస్ గూటికి

**కందాళ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు కండువ కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే**

(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్‌తో పాటు పలువురు కార్యకర్తలు బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో వారు పార్టీలో చేరారు. ఇటీవలే కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామపంచాయతీలో గౌడ కులానికి చెందిన కాటమయ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ర్యాలీ నిర్వహించగా, ఆ సమయంలో కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో ఎమ్మెల్యే కాన్వాయ్ పై రాయితో దాడి చేశారు. కాగా ఎమ్మెల్యే కారు వెనకాల ఉన్న కారు అద్దాలు పగిలిపోయాయి. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్, ఆయన అనుచరులు కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కూసుమంచి పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నాయకుడి ఫిర్యాదు మేరకు సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మంకెన వాసుతో పాటు మరో 9మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు తెలిసింది. దీంతో కేసులు నమోదైన 11 మంది ముత్యాలగూడెం నుంచి పోన్లు స్విచ్ ఆప్ చేసుకుని వెళ్లిపోయారు. పోలీసులు గాలించినప్పటికి వారి ఆచూకి లభ్యం కాలేదు. కొద్ది రోజుల తరువాత ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాగా మంగళవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో సర్పంచ్ తో పాటు కొంతమంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి కండువ కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుండి ముత్యాలగూడెం గ్రామ సర్పంచ్ బొల్లికొండ శ్రీను, కుక్క శ్రీను, బడేటి సురేష్,పాసిని సురేష్,కుక్క రాజేష్, బొల్లికొండ రాములు,ఉడుగు పాపారావు పార్టీలో చేరినట్లు తెలిపారు. వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ శేఖర్,మల్లిడి వెంకన్న,ముత్యాలగూడెం ఎంపీటీసీ ఉడుగు జ్యోతి-వెంకటేశ్వర్లు,ముత్యాలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల మోతు శ్రీనివాసరావు,చాగంటి శ్రీను పాల్గొన్నారు.

**ముత్యాల గూడెంలో గొడవకి కారణం మంకెన వాసు: సర్పంచ్**

ముత్యాలగూడెం గ్రామంలోని గొడవకు కారణం కాంగ్రెస్ నాయకుడు మంకెన వాసు కారణమని ముత్యాలగూడెం సర్పంచ్ బొల్లికొండ శ్రీను ఆరోపించారు. కావాలని ప్రజలకు రెచ్చగొట్టి అమాయక ప్రజలను తప్పు దోవ పట్టించి ఎమ్మెల్యే పై గొడవకు కారకుడు మంకెన వాసని సర్పంచ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను సోషల్ మీడియా లో, మీడియాకు విడుదల చేశారు. అక్కడ గొడవకి నాకు ఎటువంటి సంబంధం లేదు సర్పంచ్ బోల్లికొండ శ్రీను తెల పడం గమనర్హం. గౌడ కులస్తులము అందరం కలిసి ఎమ్మెల్యేకి దగ్గరికి వెళ్దాం అని అంటే వాసు నేనే అడిగి చెప్తాను మీరు ఎవరు వెళ్ళద్దని మాతో చెప్పారని, వాసు కావాలనే నాపై బురద చల్లారని ఆరోపించారు. నేను ఏ రోజు ఎమ్మార్వో ఆఫీస్ కానీ ఏ పైరోవలకు ఎవరి దగ్గర వెళ్లలేదు అన్ని వాసు చూసుకునే వారని అన్నారు. ప్రశాంతమైన ఊరుని అల్లకొళ్ళలం సృష్టించి గొడవ చేయించింది వాసు అని ఆరోపించారు. ఈ గొడవకి నాకు ఎటువంటి సంబంధం లేదు సర్పంచ్ చెప్పడం పట్ల కొంత మంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు.